కండక్టర్ కోటేశ్వరమ్మకు సీఎం అభినందనలు



కండక్టర్ కోటేశ్వరమ్మను సన్మానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు టీఎస్‌ఆర్టీసీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ట్యాంక్‌బండ్ వద్ద శుక్రవారం వంద కొత్త బస్సులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌లతో కలిసి సీఎం ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీలో అత్యధిక ఆదాయం సమకూర్చిన ఆర్టీసీ సిబ్బందిని సీఎం అభినందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిపోకు చెందిన కోటేశ్వరమ్మకు సీఎం, డిప్యూటీ సీఎం బెస్ట్ ఈపీకే (ఎర్నింగ్ పర్ కిలోమీటర్) అవార్డు అందజేశారు. తమ డిపోకు చెందిన కోటేశ్వరమ్మ కిలో మీటరుకు రూ.93 ఆదాయం సమకూర్చడం గర్వకారణమని డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కోటేశ్వరమ్మను ఆదర్శంగా తీసుకొని సంస్థను లాభాల బాటలో నడిపించాలని డీఎం కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కండక్టర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తాను అడిగిన చోట ఆర్టీసీ బస్సు ఆపలేదని ఆగ్రహించిన ఓ మహిళ కండక్టర్‌పై చెప్పుతో కొట్టింది. ఈ సంఘటన శివరాంపల్లి వద్ద శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. శివరాంపల్లికి చెందిన ప్రసన్న(35) శనివారం మెహిదీపట్నంకు చెందిన 300 నంబర్ బస్సును తాను నిలబడిన చోట ఆపమని చేయి చూపి అడిగింది. కానీ, డ్రైవర్ బస్సు ఆపలేదు. బస్టాప్‌లోకి వెళ్లి బస్సు ఆపారు. దీంతో ఆగ్రహించిన ప్రసన్న బస్టాప్‌లోకి వచ్చి బసుస ఎక్కి కండక్టర్ నర్సింహతో గొడవపడింది. చెప్పు తీసుకుని కొట్టింది. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి దర్యాప్తు చేస్తున్నారు.



సదస్సులో ప్రొ.డి.నరసింహారెడ్డి, నిపుణులు

దేశంలోని వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని న్యూ ఢిల్లీ మానవ అభివృద్ధి సంస్థ అధ్యాపకులు ప్రొ.డి.నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆర్థిక శాస్త్ర విభాగం, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఐసీఎస్ఎస్ఆర్- దక్షిణ భారత దేశ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు- మూల్యాంకనం" అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో 80 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని, రెండు దశాబ్దాల క్రితం దేశ జీడీపీ వృద్ధిలో వ్యవసాయరంగం ఉత్పత్తులు 52 శాతం ఉండగా ప్రస్తుతం 18శాతానికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముంబై ఇందిరాగాంధీ అభివృద్ధి పరిశోధన సంస్థ మాజీ డైరెక్టర్, ఉప కులపతి ప్రొ.ఎస్.మహేంద్రదేవ్ మాట్లాడుతూ "భారతదేశం 100 అవకాశాలు- సమస్యలు- ఆర్థికాభివృద్ధికి సూచనలు" అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఆర్థికాభివృద్ధికి చేసిన సూచనలు, సేవలకు గాను ప్రఖ్యాత ఆర్థిక వేత్త, కేంద్ర ప్రణాళికాసంఘం మాజీ సభ్యులు ప్రొఫెసర్ సి.హెచ్.హనుమంతరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్రాల విభాగ మాజీ డీన్ ప్రొ.టి.జ్యోతి రాణి ప్రొ.జయశంకర్, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ.కె.ముత్యం రెడ్డి, కార్యదర్శి డా.బి.వెంకటేశ్వరరావు, అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్రం విభాగం అధిపతి డా.కె.కృష్ణా రెడ్డి, విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ జి.పుష్పాచక్రపాణి, రిజిస్ట్రార్ ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, సామాజిక శాస్త్రాల విభాగ డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ప్రొ.రేవ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

పెరుగుతున్న సౌరశక్తి వినియోగం



సోలార్ మీట్‌ను ప్రారంభించిన టీఎస్ రెడ్కో ఎండీ జానయ్య

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సౌరశక్తి వినియోగం పెరుగుతుందని, సోలార్ విద్యుత్‌తో గృహ వినియోగదారులకు అనేక లాభాలున్నాయని టీఎస్ రెడ్కో ఎండీ జానయ్య అన్నారు. గ్రీన్‌టెక్ ఇండియా, అదానీ సోలార్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో పార్టనర్స్ మీట్ -2024ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నాయన్నారు. అదానీ సోలార్ మార్కెటింగ్ హెడ్ సెసిల్ అగస్టీన్ మాట్లాడుతూ తొలిసారి 570 వాట్ల సోలార్ ప్యానెల్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ టెక్ ఇండియా వ్యవస్థాపకుడు సత్య కిరణ్ గన్నారపు, అదానీ సోలార్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్, తెలంగాణ రాష్ట్రంలోని పలువురు సోలార్ డీలర్లు పాల్గొన్నారు.

'ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర'

బర్కత్‌పుర, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.శంకర్ ఆరోపించారు. శనివారం కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాయింట్ రీజినల్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఏఐయూబీఈఏ కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సును ప్రారంభించిన అనంతరం శంకర్ మాట్లాడారు. ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేయడానికి కేంద్రప్రభుత్వం బ్యాంకుల విలీనం చేపట్టిందన్నారు. ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణ వల్ల కార్మికులు ఉద్యోగభద్రత కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంకు హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్‌మేనేజర్ కె.భాస్కర్‌రావు, జనరల్ మేనేజర్ కృష్ణన్, యూనియన్‌బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు రెవెన్యూ అధికారుల బదిలీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు అధికారులను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. సికింద్రాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా పనిచేస్తున్న అన్వర్ హుస్సేన్‌ను నల్లగొండ జిల్లాకు బదిలీ చేశారు. అలాగే అంబర్‌పేట్ తహసీల్దార్ భిక్షపతిని, కలెక్టరేట్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ)లో స్పెషల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నర్సయ్యను సంగారెడ్డి జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

పోలీసులపై దుర్భాషలాడుతూ పోస్టు

● నిందితుడిపై క్రిమినల్ కేసులు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసులు వేసిన చలానా తప్పుగా ఉందని పోలీసులను దుర్భాషలాడుతూ రిపోర్ట్ యాజ్ యాప్‌లో పోస్టు పెట్టిన యువకుడిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చాంద్రాయణగుట్టకు చెందిన ముస్తఫాఅహ్మద్ ట్రాఫిక్ ఈ చలానాల ఫిర్యాదు కోసం నిర్వహించే రిపోర్ట్ యాజ్ యాప్‌లో తన హీరో గ్లామర్ వాహనా.. నికి చెందిన ఓ చలానాను అప్‌లోడ్ చేశాడు. అనంతరం ఇది తప్పుడు చలానా పోలీసులు కళ్లు మూసుకొని పనిచేస్తున్నారా అంటూ ప్రశ్నించాడు. హిందీలో దుర్భాషలాడుతూ పోస్టు పెట్టాడు. యాప్ నిర్వహిస్తున్న సిబ్బంది చలానా అసలైన వాహనానికే వేసినట్టు నిర్ధారించారు. విధుల్లో ఉన్న పోలీసులను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించడంతో పాటు దుర్భాషలాడినందుకు ట్రాఫిక్ ఈ-చలాన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు ముస్తఫా అహ్మద్‌పై 504, 506, 509, 186, 189 ఐపీసీతో పాటు ఐటీ సెక్షన్ 67 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను ఐక్యతతో అడ్డుకుందాం

● అమర్జీత్ కౌర్



ఏఐఎఫ్ఈఈ 16వ జాతీయ సదస్సులో మాట్లాడుతున్న మల్లు రవి, హాజరైన అమర్జీత్ కౌర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను సమష్టి ఐక్యతతో అడ్డుకుందామని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్ అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ జీటీఎస్‌కాలనీలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్(ఏఐఎఫ్ఈఈ) 16వ జాతీయ సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమర్జీత్ కౌర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల విషయంలో ఉద్యోగ సంఘాలు, యూనియన్లు, అసోసియేషన్లు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు. కార్పొరేట్ చేతుల్లోకి ప్రభుత్వ రంగ సంస్థలు వెళ్తే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సలహాదారు, మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలను చైతన్య పరిచే బాధ్యత తీసుకుంటామన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనలో తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ (ఏఐఎఫ్ఈఈ) ప్రధాన కార్యదర్శి మోహనశర్మ, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకటేశ్వర్లు, జి.సాయి బాబా, ఏఐఎఫ్ఈఈ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహ్మద్, షమీముల్లా, సెక్రటరీ కృష్ణ బోయర్, టీఎస్ఎస్పీడీసీఎల్ అధ్యక్షుడు వేణు, పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జెక్‌కాలనీలో రహదారుల నిర్మాణం

ఆదేశాలు జారీ చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు



భట్టివిక్రమార్కతో జెక్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సనత్‌నగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జెక్‌కాలనీలో పాడైన రహదారుల నిర్మాణం తక్షణం చేపట్టాలంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జెక్‌కాలనీ వీధులతో పాటు ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బ తిన్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే రూ.86 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పనులు నిలిచిపోయాయని తెలిపారు. జెక్‌కాలనీ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో భట్టివిక్రమార్కను సభ్యులు కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన రహదారుల పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభమవుతాయని జీహెచ్ఎంసీ డీఈ యతీంద్రమోహన్ తెలిపారు.

ఫార్మా రంగానికి మంచి భవిష్యత్

● డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ రామ్‌కిషన్



కాలేజీ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరిస్తున్న రామ్‌కిషన్, అఖిల్ రవి, తదితరులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫార్మా రంగానికి మంచి భవిష్యత్ ఉందని, ఫార్మసీ విద్యార్థులు అవకాశాలను ఒడిసిపట్టుకొని సక్సెస్ కావాలని హైదరాబాద్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎ.రామకిషన్ సూచించారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం ఫార్మసీ కాలేజీ రెండు రోజుల పాటు నిర్వహించనున్న సింక్రోఫార్మా-2024 కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి ప్రభుత్వాలు మద్దతు ఇస్తున్నాయని స్టార్టప్‌ల కోసం ఎన్నో పథకాలు ఉన్నాయని విద్యార్థులు వారి వద్ద ఉన్న సరికొత్త ఐడియాలతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాలేజ్ న్యూస్‌లెటర్‌తో పాటు కాలేజ్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ అర్తిని ఫార్మస్యూటికల్ సర్వీసెస్ సీఈవో అఖిల్ రవి, సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మహ్మద్ వలియుల్లా, సొసైటీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, మసూర్ అబ్దుల్ ఖదీర్, అక్బర్ అలీఖాన్, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరు, ఆమెర్ జావెద్‌తో పాటు దేశ వ్యాప్తంగా వివిధ కాలేజీల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో 'గావ్ చలో అభియాన్'



'గావ్ చలో అభియాన్' కార్యక్రమంలో డాక్టర్ పద్మ వీరపనేని, తదితరులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరిలో శనివారం 'గావ్ చలో అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. వెంకటగిరి, స్రవంతినగర్, హనుమాన్ ఆలయం వీధి, పీజేఆర్ కమిటీ వీధి ప్రాంతాలతోపాటు బూత్ నెంబర్లు 181, 186, 190, 192 పరిధిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవాసీ ముఖ్యకార్యకర్తలుగా బీజేపీ జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ వీరపనేని, జూబ్లీహిల్స్ మీడియా ఇన్‌చార్జి మోహన్, బీజేపీ రాష్ట్ర నాయకులు దర్శనం నాగేశ్వరరావు, జూబ్లీహిల్స్ యువ మోర్చా నాయకులు అవినాష్‌లు హాజరయ్యారు. పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పులిరామ్, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, బాణుతేజ, చంద్రమోహన్, సత్యనారాయణ, రాణి, విజయ, ప్రణీత, నాగలక్ష్మి, నాగరాజు, పొన్నాల శ్రీనివాస రావు, కరుణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

సెమీస్‌లో చంద్రశేఖర్ జోడి

● హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్



సెమీస్‌లో గెలుపొందిన చంద్రశేఖర్ జోడి

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): 16వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఐపీఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, లగడపాటి శ్రీధర్ జోడి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మెన్స్ 50 ప్లస్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్‌లు 8-5 స్కోరుతో కృష్ణారెడ్డి, ఆదిశేషలపై విజయం సాధించారు. 50 ప్లస్ సింగిల్స్ విభాగం క్వార్టర్‌ఫైనల్లో సీవీ ఆనంద్ 8-2 స్కోరుతో చంద్రశేఖర్‌పై అలవోక విజయం సాధించారు. పురుషుల డబుల్స్ 50 ప్లస్ విభాగం క్వార్టర్ ఫైనల్లో వహీద్, నంద్యాల జోడి 8-4 స్కోరుతో శ్రీనివాస్, ప్రసన్నలపై విజయం సాధించారు. 40 ప్లస్ డబుల్స్ విభాగంలో విజయ్‌వర్మ, వెంకటసాయిలు 8-2 స్కోరుతో సతీశ్, ముతులపై అలవోక విజయం సాధించారు. పురుషుల 30 ప్లస్ సింగిల్స్‌లో సూర్య పవన్ 8-3తో ఈశ్వర్‌పై, అంకేశ్ 8-6తో సురేశ్ రెడ్డిపై పైచేయి సాధించి సెమీస్‌కు చేరారు. 40 ప్లస్ సింగిల్స్‌లో జోస్ కిరణ్ 8-3తో సురేశ్ ముతుపై గెలుపొందగా, రాజ 8-1తో శ్రీనివాస కుమార్‌ను ఓడించాడు. 60 ప్లస్ సింగిల్స్‌లో వెంకటేశ్‌పై 8-3తో రామ్‌రెడ్డి, సోమ శేఖర్‌పై 8-3తో మధుకర్ గెలుపొందారు. ఏఆర్ రావు, గజపతిలు 70 ప్లస్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో విజయాలు నమోదు చేశారు. 70 ప్లస్ డబుల్స్‌లో సాయి రాంబాబు, మదన్ మోహన్ జోడి, మధుసూదన్, రవిమోహన్ జోడి సైతం సెమీస్‌కు అర్హత సాధించాయి.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి


పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్ ఆరోపించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పౌర సమాజ సంస్థలు, ప్రముఖ మేధావుల చొరవతో ప్రజాస్వామ్య రక్షణ సమితి ఏర్పాటైంది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు, సెక్యులరిస్టుల ప్రచారంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధానకార్యదర్శి కామేశ్వర్‌రావు, ఆల్ ఇండియా ముస్లిం రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు ఇస్లాముద్దీన్ మాట్లాడారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జస్టిస్ చంద్రకుమార్, ఉపాధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ప్రధానకార్యదర్శిగా అబ్దుల్ మజీద్ షోయబ్, కార్యదర్శిగా డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, తదితరులు ఎన్నికయ్యారు. త్వరలోనే రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ అన్వర్ కుమార్, వెంకట రాజయ్య, పేట భాస్కర్, దీపక్ కుమార్ పాల్గొన్నారు.

దేశాన్ని ఏకం చేసిన జీఎస్టీ

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఏకీకృత పన్ను విధానంతో 11 ఏళ్లు పూర్తి చేసుకున్న జీఎస్టీ దేశాన్ని ఏకం చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ అన్నారు. అమీర్‌పేటలోని ఓ హోటల్‌లో తెలంగాణా చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ) గ్లోబలైజేషన్‌పై కాన్‌క్లేవ్‌ను శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ కోదండరామ్ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జీఎస్టీ రిటైర్డ్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ కస్టమ్స్ కమిటీ చైర్మన్ ఇర్షాద్ హమ్మద్, సురేష్ కుమార్ సింఘాల్, రవికుమార్ పాల్గొన్నారు.

బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ రాంరెడ్డి ఆడిటోరియంలో మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తొలి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14న టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డిని గాంధీ భవన్‌లో కలిసి తమ సమస్యలను విన్నవించనున్నట్టు తెలిపారు. సమావేశంలో మాదిగ మేధావుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ ఆడం, అధ్యక్షుడు మేడి రమణ, సమితి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జి.శ్రీనివాస్ మాదిగ, నర్సింహమాదిగ, సుదర్శన్‌మాదిగ, కృష్ణ, రాజేశ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో డా.నీలిమ

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

అమీర్‌పేట ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడిగె సత్యనారాయణయాదవ్, నాయకుడు కటకం భాస్కర్ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. కోట నీలిమ శనివారం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ యదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరు, రోజురోజుకూ నీలిమకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎస్ఎస్ రావు, జయశ్రీగౌడ్ పాల్గొన్నారు.

18న దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం ప్రారంభం

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య పేరుతో కురుమ సామాజికవర్గం కోసం కోకాపేటలో నిర్మించిన ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవం ఈ నెల 18న జరుగనుంది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్యలు ఈ భవనాన్ని ప్రారంభిస్తారని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్, సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ కురుమలతో కలిసి వివరాలు వెల్లడించారు. సమావేశంలో సంఘం కోశాధికారి కె.మల్లేశం, నాయకులు కొండల్ రాజు, శ్రీకాంత్, నర్సింహ, బాలమణి, శ్రీనివాస్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బిజినెస్ అనలిస్ట్, ప్రొడక్ట్ ఓనర్, స్క్రమ్ మాస్టర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆర్కే సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ నిర్వాహకుడు రాజేష్ కుమార్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. వివరాలకు 80745 54466లో సంప్రదించాలని సూచించారు.

తక్కువ మార్కులు వస్తాయని బలవన్మరణం



వినయ్(ఫైల్)

మోతీనగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తాయని మనస్తాపం చెందిన ఐఐటీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మాదాపూర్‌లోని ఓ ప్రముఖ కళాశాలలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి సమీపంలోని తొట్టెంబేడుకు చెందిన తూనేటి వినయ్(17) మాదాపూర్‌లోని ఓ ప్రముఖ కళాశాలలో ఐఐటీ కోర్సులో చేరాడు. గత నెల 27వ తేదీన జరిగిన ఐఐటీ జేఈఈ పరీక్షలు రాశాడు. కీని సరి చూసుకోగా తనకు తక్కువ మార్కులు వస్తాయని మనస్తాపం చెందాడు. శనివారం ఉదయం హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. ఈ విషయాన్ని కొంతసేపటి తర్వాత పక్క గదిలో ఉన్న విద్యార్థులు గమనించి కళాశాల సిబ్బందికి తెలిపారు. వారు వచ్చి గదికి వేసి ఉన్న తలుపును పగలకొట్టి విద్యార్థిని సమీపంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యుడు నిర్ధారించారు. ఈ విషయమై మాదాపూర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దారి దోపిడీ ముఠా అరెస్ట్

● కారు, రూ.10 వేల నగదు స్వాధీనం

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): దారి దోపిడీ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ ఇన్‌స్పెక్టర్ శోభన్, డీఐ క్రాంతి కుమార్‌లతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివరాలు వెల్లడించారు. మలక్‌పేటకు చెందిన మహ్మద్ జుబైర్ గత నెల దుబాయి నుంచి నగరానికి వచ్చాడు. బోయిన్‌పల్లికి చెందిన స్నేహితులు సయ్యద్ ఆఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అబ్దుల్ నదీమ్, షేక్ నవాజ్ అతడిని పార్టీ ఇవ్వాలని అడిగారు. ఈ నెల 3న రాత్రి మహ్మద్ సమీర్ తన బంధువుకు చెందిన కారును అద్దెకు తీసుకున్నాడు. అందరూ కలిసి కారులో బోయిన్‌పల్లి ప్రాంతంలో మద్యం తాగారు. కారు నడుపుతున్న సమీర్ మద్యం తాగలేదు. మద్యం తాగిన తర్వాత డబ్బుల కోసం దారి దోపిడీకి పాల్పడుదామని నిర్ణయించుకొని వివిధ ప్రాంతాల్లో తిరిగారు. ఒక ప్రాంతంలో విఫలం కాగా 4న తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో అమీర్‌పేటకు వచ్చారు. అదేసమయంలో ఆర్ఎస్ బ్రదర్స్ ప్రాంతంలో స్నేహితుడికి డబ్బులు ఇవ్వడానికి నడుచుకుంటూ వెళ్తున్న ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన రాజీవ్ కుమార్, బీహార్‌కు చెందిన దిలీప్ అలియాస్ దీపక్, బచన్ కుమార్‌లను వారు అడ్డగించారు. కారులో ఉన్న వారందరూ కలిసి ఆ ముగ్గురిపై దాడి చేసి కొట్టారు. వారి నుంచి రూ.10 వేల నగదు, సెల్ ఫోన్ తీసుకుని పారిపోయారు. అదే రోజు బాధితుడు రాజీవ్‌కుమార్ పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కెమెరాల ఫుటేజీని చూస్తున్న క్రమంలో ఒక కెమెరాలో కారు నెంబర్ కనిపించింది. నెంబర్ ఆధారంగా యజమానిని గుర్తించారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గాలింపు ప్రారంభించారు. శనివారం ఉదయం అమీర్‌పేట ప్రాంతంలో అనుమానాస్పదంగా వెళ్తుండగా వారి వాహనాన్ని ఆపి అందులో ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా జల్సాల కోసం దారి దోపిడీకి పాల్పడినట్లు అంగీకరించారు. సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేసి బషీర్‌బాగ్ ప్రాంతంలో పడినట్లు చెప్పారు. వారి నుంచి కారు, రూ.10 వేల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సయ్యద్ ఆదిల్ గతంలో ద్విచక్ర వాహనం దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యాడని ఏసీపీ తెలిపారు. దారి దోపిడీకి పాల్పడ్డ వారిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన డీఎస్ఐ గిరిధర్, సిబ్బందిని అభినందించారు.

డబ్బుకు పూజ చేస్తే నరదిష్టి పోతుందని మోసం

● రూ.70 వేలతో ఉడాయించిన ఇద్దరు మహిళలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నరదిష్టి పోవాలంటే పూజ చేయాలని నమ్మించిన ఇద్దరు మహిళలు రూ.70 వేల నగదుతో ఉడాయించారు. బంజారాహిల్స్ రోడ్డు నం.7లో నివాసముండే కరుణా చిట్టినేని మాదాపూర్‌లో ఓ ప్రీ స్కూల్ నిర్వహిస్తోంది. ఈ నెల 9న ఇద్దరు మహిళలు వచ్చి బంజారాహిల్స్ రోడ్డు నెం. 4లో పోచమ్మ ఆలయం కడుతున్నాం విరాళం కావాలని అడిగారు. దీనికి కరుణ కొంత డబ్బు ఇచ్చింది. ఇదే సమయంలో ఆ మహిళలు మాటలు కలిపారు. నరదిష్టి తీవ్రంగా ఉందని రూ.లక్ష నగదు, నిమ్మకాయలు, పచ్చిమిరపకాయలు ఇస్తే మంత్రించి ఇస్తామని చెప్పారు. నమ్మిన కరుణ తన వద్ద ఉన్న రూ.70 వేల నగదుతో పాటు నిమ్మకాయలు, మిరపకాయలు ఓ సంచిలో వేసి ఇచ్చింది. ఇద్దరు మహిళలు ఏవో మంత్రాలు చదివి సంచి అరుణ చేతికి ఇచ్చి ఒక రోజు తర్వాత తెరిచి చూడాలని చెప్పారు. కొద్దిసేపటి తర్వాత సంచిలో చూస్తే డబ్బులు కనిపించలేదు. వారి ఆచూకీ కోసం వెతకగా ఎక్కడా లభించలేదు. మోసపోయినట్టు గ్రహించిన ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

స్వీట్‌షాప్ కబ్జా.. పోలీసులకు ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): స్వీట్‌షాప్‌ను కబ్జా చేశారని ఓ వ్యక్తి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడలోని ఆగ్రా స్వీట్‌షాప్‌ను దినేష్ కచ్చ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం 8 గంటలకు షాపు తెరిచారు. 9 గంటల సమయంలో దినేష్ టిఫిన్ చేసేందుకు బయటకు వెళ్లాడు. ఆ సమయంలో బానుమతి ఘోష్, అనామిక ఘోష్, బిష్ణు ప్రసాద్ ఘోష్, చిరంజిత్ ఘోష్, రాజేష్ యాదవ్‌తో పాటు మహిళా న్యాయవాది సవిత షాపులోకి వచ్చి పనివారిని బెదిరించారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే క్రిమినల్ కేసు పెడతామని న్యాయవాది బెదిరించి షాపును, కౌంటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో దినేష్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పైన నిద్రించే వ్యక్తిపై మరో వ్యక్తి దాడి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పైన నిద్రిస్తున్న వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేశాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.విశ్వనాథ్ అనే వ్యక్తి భిక్షాటన చేస్తూ ఫుట్‌పాత్‌పై నిద్రిస్తుంటాడు. శుక్రవారం రాత్రి జవహర్‌నగర్‌లోని వైన్ షాపు వద్ద ఫుట్‌పాత్‌పై నిద్రపోయాడు. శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అతడి దుప్పటి తీసి దుర్భాషలాడుతూ దాడి చేసి గాయపరిచాడు. దీంతో విశ్వనాథ్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

స్నానానికి వెళ్లి వచ్చేలోపు చోరీ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో స్నానానికి వెళ్లి వచ్చేలోపు డైనింగ్ టేబుల్‌పై పెట్టిన హ్యాండ్‌బ్యాగ్ చోరీ అయింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పి.నిర్మల, బాబూరావు దంపతులు కొంత కాలంగా మధురానగర్‌లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో నిర్మల తన హ్యాండ్‌బ్యాగ్‌ను డైనింగ్ హాల్‌లో పెట్టి స్నానానికి వెళ్లింది. అనంతరం వచ్చి కిచెన్ గదిలోకి వెళ్లింది ఆ సమయంలో ఏదో అలికిడి వినిపించింది. వెంటనే వచ్చి చూడగా, ఎవరూ కనిపించలేదు తలుపు తెరిచి ఉంది. తన హ్యాండ్‌బ్యాగ్ కనిపించలేదు. ఆ బ్యాగ్‌లో చైన్లు, ఉంగరాలు, గాజులు, రూ.40 వేలు నగదు ఉన్నాయి. దీంతో నిర్మల మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కండక్టర్ కోటేశ్వరమ్మకు సీఎం అభినందనలు



కండక్టర్ కోటేశ్వరమ్మను సన్మానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు టీఎస్ఆర్టీసీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ట్యాంక్‌బండ్ వద్ద శుక్రవారం వంద కొత్త బస్సులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌లతో కలిసి సీఎం ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీలో అత్యధిక ఆదాయం సమకూర్చిన ఆర్టీసీ సిబ్బందిని సీఎం అభినందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిపోకు చెందిన కోటేశ్వరమ్మకు సీఎం, డిప్యూటీ సీఎం బెస్ట్ ఈపీకే (ఎర్నింగ్ పర్ కిలోమీటర్) అవార్డు అందజేశారు. తమ డిపోకు చెందిన కోటేశ్వరమ్మ కిలో మీటరుకు రూ.93 ఆదాయం సమకూర్చడం గర్వకారణమని డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కోటేశ్వరమ్మను ఆదర్శంగా తీసుకొని సంస్థను లాభాల బాటలో నడిపించాలని డీఎం కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కండక్టర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): తాను అడిగిన చోట ఆర్టీసీ బస్సు ఆపలేదని ఆగ్రహించిన ఓ మహిళ కండక్టర్‌పై చెప్పుతో కొట్టింది. ఈ సంఘటన శివరాంపల్లి వద్ద శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. శివరాంపల్లికి చెందిన ప్రసన్న(35) శనివారం మెహిదీపట్నంకు చెందిన 300 నంబర్ బస్సును తాను నిలబడిన చోట ఆపమని చేయి చూపి అడిగింది. కానీ, డ్రైవర్ బస్సు ఆపలేదు. బస్టాప్‌లోకి వెళ్లి బస్సు ఆపారు. దీంతో ఆగ్రహించిన ప్రసన్న బస్టాప్‌లోకి వచ్చి బసుస ఎక్కి. కండక్టర్ నర్సింహతో గొడవపడింది. చెప్పు తీసుకుని కొట్టింది. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి దర్యాప్తు చేస్తున్నారు.



సదస్సులో ప్రొ.డి.నరసింహారెడ్డి, నిపుణులు

దేశంలోని వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని న్యూ ఢిల్లీ మానవ అభివృద్ధి సంస్థ అధ్యాపకులు ప్రొ.డి.నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆర్థిక శాస్త్ర విభాగం, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఐసీఎస్ఎస్ఆర్- దక్షిణ భారత దేశ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు- మూల్యాంకనం" అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో 80 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని, రెండు దశాబ్దాల క్రితం దేశ జీడీపీ వృద్ధిలో వ్యవసాయరంగం ఉత్పత్తులు 52 శాతం ఉండగా ప్రస్తుతం 18శాతానికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముంబై ఇందిరాగాంధీ అభివృద్ధి పరిశోధన సంస్థ మాజీ డైరెక్టర్, ఉప కులపతి ప్రొ.ఎస్.మహేంద్రదేవ్ మాట్లాడుతూ "భారతదేశం 100 అవకాశాలు- సమస్యలు- ఆర్థికాభివృద్ధికి సూచనలు" అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఆర్థికాభివృద్ధికి చేసిన సూచనలు, సేవలకు గాను ప్రఖ్యాత ఆర్థిక వేత్త, కేంద్ర ప్రణాళికాసంఘం మాజీ సభ్యులు ప్రొఫెసర్ సి.హెచ్.హనుమంతరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్రాల విభాగ మాజీ డీన్ ప్రొ.టి.జ్యోతి రాణి ప్రొ.జయశంకర్, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ.కె.ముత్యం రెడ్డి, కార్యదర్శి డా.బి.వెంకటేశ్వరరావు, అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్రం విభాగం అధిపతి డా.కె.కృష్ణా రెడ్డి, విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ జి.పుష్పాచక్రపాణి, రిజిస్ట్రార్ ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, సామాజిక శాస్త్రాల విభాగ డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ప్రొ.రేవ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

పెరుగుతున్న సౌరశక్తి వినియోగం



సోలార్ మీట్‌ను ప్రారంభించిన టీఎస్ రెడ్కో ఎండీ జానయ్య

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సౌరశక్తి వినియోగం పెరుగుతుందని, సోలార్ విద్యుత్‌తో గృహ వినియోగదారులకు అనేక లాభాలున్నాయని టీఎస్ రెడ్కో ఎండీ జానయ్య అన్నారు. గ్రీన్‌టెక్ ఇండియా, అదానీ సోలార్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో పార్టనర్స్ మీట్ -2024ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నాయన్నారు. అదానీ సోలార్ మార్కెటింగ్ హెడ్ సెసిల్ అగస్టీన్ మాట్లాడుతూ తొలిసారి 570 వాట్ల సోలార్ ప్యానెల్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ టెక్ ఇండియా వ్యవస్థాపకుడు సత్య కిరణ్ గన్నారపు, అదానీ సోలార్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్, తెలంగాణ రాష్ట్రంలోని పలువురు సోలార్ డీలర్లు పాల్గొన్నారు.

'ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర'

బర్కత్‌పుర, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.శంకర్ ఆరోపించారు. శనివారం కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాయింట్ రీజినల్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఏఐయూబీఈఏ కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సును ప్రారంభించిన అనంతరం శంకర్ మాట్లాడారు. ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేయడానికి కేంద్రప్రభుత్వం బ్యాంకుల విలీనం చేపట్టిందన్నారు. ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణ వల్ల కార్మికులు ఉద్యోగభద్రత కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంకు హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్‌మేనేజర్ కె.భాస్కర్‌రావు, జనరల్ మేనేజర్ కృష్ణన్, యూనియన్‌బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు రెవెన్యూ అధికారుల బదిలీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు అధికారులను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. సికింద్రాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా పనిచేస్తున్న అన్వర్ హుస్సేన్‌ను నల్లగొండ జిల్లాకు బదిలీ చేశారు. అలాగే అంబర్‌పేట్ తహసీల్దార్ భిక్షపతిని, కలెక్టరేట్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ)లో స్పెషల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నర్సయ్యను సంగారెడ్డి జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

పోలీసులపై దుర్భాషలాడుతూ పోస్టు

● నిందితుడిపై క్రిమినల్ కేసులు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసులు వేసిన చలానా తప్పుగా ఉందని పోలీసులను దుర్భాషలాడుతూ రిపోర్ట్ యాజ్ యాప్‌లో పోస్టు పెట్టిన యువకుడిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చాంద్రాయణగుట్టకు చెందిన ముస్తఫాఅహ్మద్ ట్రాఫిక్ ఈ చలానాల ఫిర్యాదు కోసం నిర్వహించే రిపోర్ట్ యాజ్ యాప్‌లో తన హీరో గ్లామర్ వాహనా.. నికి చెందిన ఓ చలానాను అప్‌లోడ్ చేశాడు. అనంతరం ఇది తప్పుడు చలానా పోలీసులు కళ్లు మూసుకొని పనిచేస్తున్నారా అంటూ ప్రశ్నించాడు. హిందీలో దుర్భాషలాడుతూ పోస్టు పెట్టాడు. యాప్ నిర్వహిస్తున్న సిబ్బంది చలానా అసలైన వాహనానికే వేసినట్టు నిర్ధారించారు. విధుల్లో ఉన్న పోలీసులను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించడంతో పాటు దుర్భాషలాడినందుకు ట్రాఫిక్ ఈ-చలాన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు ముస్తఫా అహ్మద్‌పై 504, 506, 509, 186, 189 ఐపీసీతో పాటు ఐటీ సెక్షన్ 67 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

100 రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే వదలం

● సనత్‌నగర్ నియోజకవర్గం పార్టీ విజయోత్సవ సభలో కేటీఆర్



మాట్లాడుతున్న కేటీఆర్

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఆదర్శమైన అభివృద్ధి, సంక్షేమం కొలమానంగా ముందుకెళ్లిందని, అవతలి వారు బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ, ఏది అడిగితే అది ఫ్రీ అని 420 హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను అకట్టుకునే ప్రయత్నం చేసి 1.8 శాతం ఓట్లతో అధికారం చెజిక్కించుకున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ ఎస్‌వీఐటి ఆడిటోరియంలో నిర్వహించిన సనత్‌నగర్ నియోజకవర్గం పార్టీ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ అన్నారు. కరెంట్ బిల్ సోనియమ్మ కడుతది అన్నారు. గృహజ్యోతి పథకానికి నిబంధనలు పెడుతున్నారు. 40 లేదా 60 గజాల స్థలంలో ఒకే మీటర్‌కు గృహజ్యోతి ఇస్తామని అంటున్నారు. కానీ, అదే స్థలంలో 4-5 కుటుంబాలు ఉంటాయి. కనుక ప్రతి మీటర్‌కు 200 యూనిట్లు ఇవ్వాలని డిమాండ్ చేయాలని అన్నారు. బడ్జెట్‌లో 53 వేల కోట్లు కేటాయించారు. 167 లక్షల అడబిడ్డలు ఉన్న మహాలక్ష్మీ పథకానికి ఇవి సరిపోతాయిని మిగతా హామీలు ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. రుణమాఫీ, మహాలక్ష్మీ, రైతుభరోస, దళిత బంధు పథకాలకు సంవత్సరానికి లక్ష ఇరవై ఐదు వేల కోట్లు దాటి పోతదని అన్నారు. వంద రోజుల్లో హామీలు నేరవేర్చకుంటే బొంద తవ్వడం.. అందులో పూడ్చడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా నది మీద హక్కులు కేఆర్ఎంబి(కృష్ణ రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు)కు అప్పగించాలని ప్రయత్నిస్తుందని, అలా జరిగితే శ్రీశైలం, నాగార్జునసాగర్, జురాల నుంచి నీళ్లు తీసుకునే అవకాశం ఉండదని కరెంటు ఉత్పత్తి నిలిచిపోతుందని అన్నారు. కేసీఆర్ ముందుచూపుతో సుంకేశుల నిర్మించి కేఆర్ఎంబికి అప్పగిస్తే హైదరాబాద్‌కు నీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అంటే టిఎస్‌ను టీజీగా మార్చడం, అధికార రాజముద్రలో చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలిగించడం కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని అన్నారు. కేసీఆర్‌ను అది చేస్తం ఇది చేస్తం అంటున్న తీస్‌మార్ ఖాన్‌లను 24 ఏండ్ల నుంచి చూస్తున్నామని, రేవంత్ రెడ్డి ఒక బుడ్డరకాను.. అయనతో ఏమికాదని, ఊదు కాలదు, పీరి లేవదని అన్నారు. 100 రోజులలో ఇచ్చిన హామీలు నేరవేర్చకుంటే వదిలి పెట్టే ప్రసక్తే లేదని ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అమలు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 13న నల్గొండలో కృష్ణా నదిని కేంద్రానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు... తన గెలుపు కోసం ఎంతో కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,పద్మారావు గౌడ్, దానం నాగేందర్,మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాధ్, ముఠా గోపాల్,కౌశిక్ రెడ్డి,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సెమీస్‌లో గెలుపొందిన చంద్రశేఖర్ జోడి

సెమీస్‌లో చంద్రశేఖర్ జోడి

● హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): 16వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఐపీఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, లగడపాటి శ్రీధర్ జోడి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మెన్స్ 50 ప్లస్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్‌లు 8 - 5 స్కోరుతో కృష్ణారెడ్డి, ఆదిశేషలపై విజయం సాధించారు. 50 ప్లస్ సింగిల్స్ విభాగం క్వార్టర్‌ఫైనల్లో సీవీ ఆనంద్ 8-2 స్కోరుతో చంద్రశేఖర్‌పై అలవోక విజయం సాధించారు. పురుషుల డబుల్స్ 50 ప్లస్ విభాగం క్వార్టర్ ఫైనల్లో వహీద్, నంద్యాల జోడి 8-4 స్కోరుతో శ్రీనివాస్, ప్రసన్నలపై విజయం సాధించారు. 40 ప్లస్ డబుల్స్ విభాగంలో విజయ్‌వర్మ, వెంకటసాయిలు 8-2 స్కోరుతో సతీశ్, ముతులపై అలవోక విజయం సాధించారు. పురుషుల 30 ప్లస్ సింగిల్స్‌లో సూర్య పవన్ 8-3తో ఈశ్వర్‌పై, అంకేశ్ 8-6తో సురేశ్ రెడ్డిపై పైచేయి సాధించి సెమీస్‌కు చేరారు. 40 ప్లస్ సింగిల్స్‌లో బోస్ కిరణ్ 8-3 తో సురేశ్ ముతుపై గెలుపొందగా, రాజ 8-1 తో శ్రీనివాస కుమార్‌ను ఓడించాడు. 60 ప్లస్ సింగిల్స్‌లో వెంకటేశ్‌పై 8-3తో రామ్‌రెడ్డి, సోమ శేఖర్‌పై 8-3తో మధుకర్ గెలుపొందారు. ఏఆర్‌రావు, గజపతిలు 70 ప్లస్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో విజయాలు నమోదు చేశారు. 70 ప్లస్ డబుల్స్‌లో సాయి రాంబాబు, మదన్ మోహన్ జోడి, మధుసూదన్, రవిమోహన్ జోడి సైతం సెమీస్‌కు అర్హత సాధించాయి.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోట నీలిమ

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి చెందిన అమీర్‌పేట డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడిగే సత్యనారాయణ యాదవ్, మరో నాయకుడు కటకం భాస్కర్ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నీలిమ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పనితీరు, రోజురోజుకు కోట నీలిమకు ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణను చూసి పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నయకుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు డివిజన్ అధ్యక్షులు ఎస్ ఎస్ రావు, జయశ్రీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గృహజ్యోతి పథకానికి వివరాల సేకరణ

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అర్హులైన వారి వివరాలను విద్యుత్‌శాఖ సిబ్బంది సేకరించారు. శనివారం మోండా మార్కెట్ డివిజన్‌లోని రెజిమెంటల్‌బజార్‌లో ఇంటింటికీ తిరుగుతూ వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రజాపాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డు, ఆధార్, కరెంట్ బిల్లులను పరిశీలించి నెంబర్‌లను నమోదు చేసుకున్నారు. సబ్ ఇంజనీర్ కార్తిక్, జూనియర్ లైన్‌మెన్‌లు సాయిబాబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సహకారం అందించండి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ 200 యూనిట్లకు సంబంధించి బస్తీలకు వచ్చే విద్యుత్ అధికారులకు ప్రజలు సహకారం అందించాలని అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గంట రాజుసాగర్ అన్నారు. శనివారం లాలాగూడ విద్యుత్ అధికారులు తుకారాంగేట్, సాయినగర్, మారేడుపల్లి విద్యుత్ అధికారులు అడ్డగుట్ట, లోహియనగర్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో దరఖాస్తుఫారాలు తీసుకన్నారు.

బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి అవయవాల సేకరణ



యెడ్ల గోపాల్ (ఫైల్)

సనత్‌నగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్‌కు గురయిన వ్యక్తి నుంచి జీవన్‌దాన్ సభ్యులు అవయవాలను సేకరించారు. నిజామాబాద్ వినాయకనగర్‌కు చెందిన యెడ్ల గోపాల్ (55) ఈ నెల 2న కళ్లు తిరిగి పడిపోయాడు. మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు స్పందించకపోవడంతో వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అవయవదానం గురించి గోపాల్ కుటుంబసభ్యులకు అవగాహన కల్పించి లివర్, 2 కిడ్నీలను జీవన్‌దాన్ సభ్యులు సేకరించారు.

జీఎస్టీ దేశాన్ని ఏకం చేసింది



జ్యోతి ప్రజ్వలన చేసి జీఎస్టీ గ్లోబలైజేషన్ పై కాన్క్లేవ్‌ను ప్రారంభిస్తున్న రిటైర్డ్ హైకోర్టు జడ్జి చల్లా కోదండరామ్

అమీర్‌పేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఏకీకృత పన్ను విధానంతో 11 ఏళ్ల పూర్తి చేసుకున్న జీఎస్టీ దేశాన్ని ఏకం చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ అన్నారు. అమీర్‌పేటలోని హోటల్ మారిగోల్డ్‌లో తెలంగాణా చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ)గ్లోబలైజేషన్‌పై కాన్క్లేవ్‌ను శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జస్టిస్ కోదండరామ్ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. జీఎస్టీ వల్ల వ్యాపార సంస్థలకు పన్నుల అధికారుల సందర్శనల సంఖ్య తగ్గిందని అన్నారు. అనంతరం జీఎస్టీ రిటైర్డ్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో జీఎస్టీ ఒక గొప్ప విజయమని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ కస్టమ్స్ కమిటీ ఛైర్మన్ ఇర్షాద్ హమ్మద్, సురేష్ కుమార్ సింఘాల్, రవికుమార్ పాల్గొన్నారు.

బెంగళూర్‌లో బాక్సింగ్ పోటీలు

● సిల్వర్ మెడల్ సాధించిన అభినవ్



సిల్వర్ మెడల్ సాధించిన అభినవ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బెంగళూర్‌లో జరిగిన ఇంటర్‌నేషనల్ బాక్సింగ్ పోటీల్లో అడ్డగుట్టకు చెందిన అభినవ్ సిల్వర్ మెడల్ సాధించాడు. అభినవ్ సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ సమీపంలో బోల్టన్ ఇంటర్‌నేషనల్ స్కూలులో 7వ తరగతి చదువుతున్నాడు. సిల్వర్ మెడల్ సాధించడంతో అడ్డగుట్ట ప్రజలు అభినయ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



గాంధీ ఆస్పత్రిలో నూతనంగా నియమితులైన ఐఎన్‌టీయూసి యూనియన్ ప్రతినిధులు శనివారం గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావును మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు మొగురాల శ్రీనివాస్, గాంధీ యూనిట్ అధ్యక్షుడు ఎం.శివకుమార్, ప్రధాన కార్యదర్శి కే. రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటరత్నం, కోశాధికారి జి.అంజయ్య ఉన్నారు.
- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



నివాళులర్పిస్తున్న మర్రి శశిధర్ రెడ్డి తదితరులు

సామాజిక ఉద్యమకారుడు రాజెల్లయ్యకు ఘననివాళి

పద్మారావునగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఉద్యమకారుడు, ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి దివంగత కొండూరు రాజెల్లయ్య 53వ జయంతిని పురస్కరించుకొని శనివారం బన్సిలాల్‌పేట్ అంబేద్కర్ యువజన సంఘంలో నిర్వహించిన జయంతి వేడుకలకు మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి హాజరై రాజెల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): టీ తాగేందుకు బయటికి వచ్చిన ఓ వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మరణించిన ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరీ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రాజయ్య (65) రైల్వే ఉద్యోగి. శనివారం ఉదయం టీ తాగేందుకు ఇంటి నుంచి బయటికి వచ్చి రైలు పట్టాలు దాటుతుండగా.. ఆ సమయంలో రైలు రాకను గమనించకపోవడంతో రైలు ఢీకొని రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఉదయం 9.30 గంటలకు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



దివ్యాంగులను అభినందిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

దివ్యాంగులను ప్రోత్సహించాలి

బోయినపల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క వ్యక్తి దివ్యాంగుల పట్ల చూపించాల్సింది సానుభూతి కాదు.. వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ బోయినపల్లి మనోవికాస్‌నగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజెబిలిటీస్ (ఎన్ఐఈపిఐడి) ఎన్ఐఎంహెచ్‌లో జాతీయ దివ్యాంగుల సాధికారత సంస్థ ఆధ్వర్యంలో దివ్య కళ శక్తిపేరిట సాంస్కృతిక మహోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని సంస్థ డైరెక్రట్ బి.వి.రాం కుమార్‌తో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అసాధారణ ప్రతిభను కనబరిచారని, దివ్యాంగులు సూపర్ ఏబుల్డ్ చిన్నారులు అని, వీరిలో తెలియని శక్తి ఉందన్నారు. వీరికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులను, వీరిని కన్న తల్లితండ్రులను అభినందించారు. వినికిడి లోపం, మేధోలోపం, దృష్టి లోపం, ఆటిజం, తలసేమియా, తక్కువ దృష్టి, కండరాల బలహీనత, డౌన్స్ సిండ్రోమ్ మరియు లోకోమోటర్ వైకల్యం వంటి వైక్యాలు కలిగిన వీరి బృంద నృత్యాలు, సోలో డ్యాన్స్‌లు, సంగీతం మరియు ప్రయోజనంకోసం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లో కళల ప్రదర్శనలతో కూడిన ప్రదర్శనలు చేయడం అద్భుతమని, వికలాంగుల అసాధారణ సామర్థ్యాలకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోందని ఆమె కొనియాడారు. దివ్యాంగుల కోసం ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక కార్యక్రమాలు, ప్రత్యేక నిధులు కేటాయిస్తూ దివ్యాంగులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంస్థలో పనిచేస్తున్న వారిని శిక్షకులను ముఖ్యంగా సంస్థ డైరెక్టర్ రాంకుమార్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఐదు దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక మరియు తమిళనాడుల నుంచి మొత్తం 105 మంది దివ్యాంగులు దివ్యకళాశక్తి కార్యక్రమంలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.



భట్టి విక్రమార్కకు వినతి పత్రాన్ని ఇస్తున్న జెక్‌కాలనీ ప్రతినిధులు

పాడైన రహదారుల నిర్మాణం

● ఆదేశాలు జారీ చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

సనత్‌నగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జెక్ కాలనీలో పాడైపోయిన రహదారుల నిర్మాణం తక్షణం చేపట్టాలంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జెక్‌కాలనీ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యను వివరించారు. స్పందించిన భట్టి విక్రమార్క. వెంటనే రహదారుల పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని జీహెచ్ఎంసీ డీఈ యతీంద్ర మోహన్ తెలిపారు.

యువత క్రీడల వైపు దృష్టి సారించాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల వైపు దృష్టి సారించాలని బీజేపీ నాయకులు మల్క. కొమరయ్య అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ సెగ్మెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం బొల్లారంలోని కంటోన్మెంట్ పబ్లిక్ గార్డెన్ క్రీడా మైదానంలో ప్లే ఫర్ మల్కాజ్‌గిరి రెండో విడత ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ని బీజేపీ నాయకులు, పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్క. కొమరయ్య శనివారం ప్రారంభించారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో 40 జట్లు, 400 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు.



విగ్రహం చుట్టు నూతనంగా ఏర్పాటు చేసిన రేయిలింగ్

నేతాజీ విగ్రహం చుట్టు రేయిలింగ్

రెజిమెంటల్‌బజార్,ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం చుట్టు రేయిలింగ్ ఏర్పాటు చేసి గార్డెన్ అభివృద్ధి చేయాలని వినతులు అందడంతో జీహెచ్ఎంసీ పనులు ప్రారంభించింది. విగ్రహం వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో స్థానిక టీడీపీ నాయకుడు సికింద్రాబాద్ జోనల్ కమీషనర్, బేగంపేట్ డిప్యూటీ కమీషనర్‌లకు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ రూ.8.85 లక్షల నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టింది. ఇప్పటికే ఎస్ఎస్ రేయిలింగ్ పనులు చివరి దశలో ఉండగా ఇంకా గార్డెనింగ్ పనులు చేపట్టవలసి ఉంది.

శివాజి పార్క్ నిర్మాణం త్వరగా చేపట్టాలి


● జీహెచ్ఎంసీ కమీషనర్‌కు వినతి పత్రం




జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రాస్‌ను కలిసిన సీడీ ఛవాన్ తదితరులు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): శాలీబండలో శివాజి పార్క్ నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రాస్‌కు శ్రీచత్రపతి శివాజి మహారాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ సీడీ ఛవాన్ శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సికింద్రాబాద్‌లోని పార్క్‌లేన్‌లో గల ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీడీ ఛవాన్ మాట్లాడుతూ.... ఎన్నో రోజులుగా శివాజీ పార్క్‌లో నిర్మాణం చేపట్టడంతో పాటు అందులో శివాజీ విగ్రహం పెట్టాలని ఫౌండేషన్ నిర్ణయం తీసుకుందని, దీనికి జీహెచ్ఎంసీని అనుమతి కావాలని కోరడం జరిగిందని వివరించారు. పార్క్ అభివృద్ధికి జీహెచ్ఎంసీ పూర్తి సహకారాన్ని అందిస్తుందని నమ్మకంతో ఉన్నామని, పార్క్‌లో నిర్మాణం కొరకు కమీషనర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. సమావేశంలో ట్రస్టు సభ్యులు పీఎం ఛవాన్, కిరణ్ కుమార్, వెంకట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో టెన్త్ విద్యార్థినుల అదృశ్యం



అక్షిత



ప్రసన్న

అడ్డగుట్ట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బడి నుంచి ఇంటికి వెళ్ళిన ఇద్దరు టెన్త్ విద్యార్థినులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ వారాసిగూడకు చెందిన ప్రసన్న, అడ్డగుట్ట బి సెక్షన్‌కు చెందిన అక్షిత ఇద్దరు స్నేహితులు. అడ్డగుట్ట ప్రభుత్వ హైస్కూలులో 10వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం ఇద్దరు బడికి వెళ్లి సాయంత్రం స్కూలు అయిపోగానే ఇంటికి తిరిగిరాలేదు. రాత్రివరకు ఇంటికి రాకపోవడంతో విద్యార్థినుల తల్లిండ్రులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేశారు. దీంతో ప్రసన్న తల్లి కవిత, అక్షిత తండ్రి బాబు వెంటనే తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి విద్యార్థినుల కదలికల్ని, సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.